116088701

# ప్రబోధ 19

మంచికాలము మంచిపదవులు మంచిబ్రతుకు
కోరుచుందురు మనుజులు కోరబోరు
మంచిబుద్ధులు జ్ఞానంబు మంచినడత.
కన్నులనిచ్చినదెందుకో తెలుసా
అన్నియు చూచేటందులకా? కాదు కాదు
దేవాదిదేవుడౌ
కైలాసవాసుని కన్నులారగాంచేటందుకు.
పొందుగ పాదములిచ్చినదెందుకు
సందులుగొందులు తిరుగుటకా
కాదు కాదు
నందివాహనుని మందిరమునకేతెంచుటకు.

ప్రేమస్వరూపులారా!

ఈనాడు దేశమునకు కావలసినది ఆదర్శము. దివ్యమైన సాంఘిక ఆదర్శములయినా ఈలోకమునకు అత్యవసరము. ఒక్కొక్క విషయమునందు, ఒక్కొక్క రంగమున, ఒక్కొక్క వ్యక్తి ఆదర్శప్రాయుడు కావచ్చును. కానీ అన్నిరంగములందు ఆదర్శప్రాయుడైన వ్యక్తి యీలోకములో అరుదు. అది ఒక్క దైవమునకు తప్ప అన్యులకు యిది అలవడదు. రాజకీయముగా, సాంఘికముగా, ధార్మికముగా ఆధ్యాత్మికముగా ఆదర్శమును నిరూపించి లోకమునకు అనేకవిధములైన ప్రేమతత్త్వమును ప్రకటింపచేసి, తాను దివ్యమైన రూపమని నిరూపించిన వ్యక్తి శ్రీకృష్ణపరమాత్మ.

కృష్ణుడు కేవలము యుద్ధోన్మాదియని, కేవలము ప్రేమశీలుడు కాదని అనేకమంది వాదోపవాదములు చేసుకుంటూ వుంటారు. శాంతికాముకుడు కృష్ణుడు. అట్టి భగవత్తత్త్వము అందరికి గుర్తించటానికి వీలుకాదు. ఈనాడు దైవమును దైవముగా విశ్వసించి, ఆరాధించటం మాత్రమే నేర్చుకున్నారుకాని దైవమునందున్న ఆదర్శప్రాయమైన మానవత్వాన్ని గుర్తించటానికి ప్రయత్నించుటలేదు. మానవుల మధ్య జన్మించి, మానవాకారాన్ని ధరించి మాధవుని యందు మానవత్వాన్ని గుర్తించినప్పుడే మానవుడు సార్థకం కాగలడు. కృష్ణుని యందు యీ మానవ ఆదర్శప్రాయమైన చిహ్నములు యెక్కడెక్కడ వున్నవని మనం కొంత విచారించాలి.

మహాభారతయుద్ధము భయంకరముగా జరుగుచున్నది. ఒక్కొక్కరు ఒక్కొక్క

116088702

వైప్రజొరబడి యుద్ధములో ప్రవేశించారు. పాండవులు ధర్మరాజు కర్ణుని యెదుర్కొని అందులోపల అనే
కవిధములైన యుద్ధములు సల్పుతూవున్నారు. కానీ కర్ణుని అస్త్రములకు ఓర్వలేక ఛిన్నాభిన్నముగా చెదరి
పోతున్నది పాండవుల సైన్యము. ధర్మరాజు కూడను అలసిపోయాడు. అతనిలో పోరాడే శక్తి సామర్థ్యములు
క్షణక్షణమునకు సన్నగిల్లుతూ వచ్చింది. సైన్యము నలుదిక్కులా బయలుదేరి పరుగెత్తిపోయారు. చేయు
నదిలేక ధర్మరాజు కూడను తనగుడారమునకు వెళ్ళాడు. ఈ పరాభవమును సహించుకోలేక ఉగ్రుడై
అనేకవిధముల బాధపడుతున్నాడు ధర్మరాజు. ఇంతలో అర్జునుడు ప్రవేశించాడు. అర్జునుని చూడ
గనే మండిపడ్డాడు ధర్మరాజు. క్రోధము చేత అర్జునునిపై విరుచుకపడ్డాడు. నీ శక్తిసామర్థ్యములు, నీ
గాండీవము యొక్క శక్తిని రుపయోగమని నిందించాడు. ఇంకా అనేకవిధములుగా కూడను అర్జునుని నిం
దించటానికి ప్రయత్నించాడు. అర్జునుడు సహించుకొనలేక గాండీవము నెత్తి ధర్మజుని కొట్టటానికి ప్ర
యత్నించాడు. క్షణములోనే కృష్ణుడచ్చట ప్రత్యక్షమయ్యాడు. అర్జునుని ఓదార్చాడు. అర్జునా నీ అన్నయైన
ధర్మజుని యీవిధముగా అవమానపరచటం న్యాయంకాదు. పెద్దలను గౌరవించటం, వారి యొక్క గౌర
వాన్ని నీవు అందుకోటం. యిది సోదరుల యొక్క ప్రధానమైన లక్ష్యము. నీ లక్ష్యాన్ని నీవు విస్మరించి, విహింక
మైన వాక్కులకు మాత్రమే నీవు ద్వేషమును పెంచుకొని పెడమార్గమును పట్టటం న్యాయంకాదని కృష్ణుడు
అర్జునునకు చక్కగా బోధించాడు. ధర్మజుని లోపలకు పంపాడు. ఇంకా అనేక విధములుగా కూడను అర్జునుని
ఓదార్చి అతనికి చక్కని ధర్మబోధలను బోధించాడు. చెప్పిన వాక్యములను ఆలకించి అర్జునుడు శాంతుడై
తనగుడారమునకు తాను వెళ్ళాడు.

ఇంతలో కృష్ణుడు ధర్మజుని గదికి వెళ్ళి ధర్మరాజు విచారములో వుండినటువంటి
సమయము చూచుకొని ధర్మజుని కాళ్ళను రెండు గట్టిగా పట్టుకున్నాడు కృష్ణుడు. ధర్మజా పెద్దవాడవైన
నీకు యీవిధమైన తొందర మంచిదికాదు. సోదరుడైన అర్జునుని దూషించటము మంచిదికాదు. ఏదో
యింత ఆవేశములో కూడిన మాటలే కాని యిది అన్యము కాదు. దేశానికి ఆదర్శవంతముగా నిరూపిస్తు
న్న పాండవుల లోపల యీ ప్రేమతత్త్వము ఛిన్నాభిన్నము కాకూడదు. పాండవులు ఆదర్శసోదరులు. ఇలాం
టి సార్థకనామాన్ని మీరు నిల్పుకోవాలి. కనుక నీవు తక్షణమే వెళ్ళి అర్జునుని క్షమాభిక్షను వేడుకొమ్మన్నా
డు. ఈ బోధలను యీ దృశ్యములను చూచి ధర్మరాజు కంటనీరు కార్చాడు. స్వామీ! లోకారాధకుడవైన
నీవు యీ తుచ్ఛుడైన నా పాదములు పట్టుకోటం చాలా అవమానంగా వుంది. నన్ను క్షమించమని తన
పాదములను పట్టి ప్రార్థించి తక్షణమే కృష్ణుని యొక్క ఆజ్ఞను పురస్కరించుకొని అర్జునుని దగ్గరకు వెళ్ళి
చేతులు పట్టుకొని, తమ్ముడా! నన్ను క్షమించమని ప్రార్థించాడు. భగవంతుని యొక్క దృష్టియందు చూ
చినవానికి యివి చాలా అల్పంగా తోస్తుంటాయి. భగవంతుడైన కృష్ణుడు యీ విధమైన అల్పవిషయ
ములలో ప్రవేశించటం యిది సరికాదని కూడను కొంతమంది నిందించవచ్చును. కాని భగవంతు
నియందుండిన మానవ ఆదర్శములు యిలాంటి చిన్నచిన్న విషయములందు కూడను తాను నిరూపించి
బోధిస్తూవుంటాడు. భక్తులపై వున్న ప్రేమోన్మాదంవల్ల, ప్రేమానురాగం చేత అనేక విధములైన చేయరాని

116088703

పనులుకూడా భగవంతుడు చేస్తూవుంటాడు. స్వార్థరహితమైనకర్మ అది. లోకకల్యాణమునకై ఆచరించే కర్మలు. సమాజమునకు ఆదర్శమునునిరూపించే పవిత్రమైనకర్మలు. లౌకికమానవులకు ఆదర్శమునునిరూపించుట కై భగవంతుడు కూడను అల్పవిషయములందుప్రవేశించి అనంతమైన బాధలు సల్పుతూవుంటాడు. కనుక దైవము వినయ విధేయతలు నిరూపిస్తూవుంటాడు. సమయంవచ్చినప్పుడు తానుని ర్దాక్షిణ్యంగా, కఠినముగా కూడను మాట్లాడుతూవుంటాడు. వున్నసత్యాన్ని స్పష్టంగా విస్మరిస్తుంటాడు.

యుద్ధానంతరము ధర్మజుడు రాజసూయ యాగం చేయాలనిసంకల్పించుకున్నాడు. ప్రజలందరు దీనికంగీకరించారు. గురువులైన వశిష్ఠ, విశ్వామిత్రులుకూడను అంగీకరించారు. ఋషులంద రు యీ అశ్వమేధయాగమునకు సమ్మతించారు. కానియెట్టి చిన్నకార్యంసంకల్పించుకున్నప్పటికిని కృష్ణు ని అనుగ్రహంలేనిదే చేయుతేనటువంటివారు. కృష్ణుని యొక్క ఆజ్ఞని ఎదిర్తెకై కాచుకొని వున్నారు ధర్మ జుడు అర్జునుని పంపి కృష్ణుని పిలిపించుకున్నాడు. తనయొక్కఆశయాన్నిచక్కగావిప్పిచెప్పాడు. కృష్ణుడు నవ్వి బావా యిది నీకతగనిది. ఏకచ్ఛత్రాధిపత్యమునకల్గిన రాజుమాత్రమే యీఅశ్వమేధము చేయటానికి అధికారి. నీవుఏకఛత్రాధిపతి కాదు. నీకంటెబలవత్తరైనరాజులు యింకాకొంతమందివున్నారు. శిశు పాలుడు దంతవక్త్రుడు, జరాసంధుడు యిలాంటి వారంతావున్నారు. మహాబలవంతులైనరాజులుండగా నీవుఅశ్వమేధయాగంచేయటానికి నీకుయేమాత్రం అధికారం లేదని ఖచ్చితంగాచెప్పి నివారించటానికి ప్రయత్నించాడు. ఎట్టి సమయమునందుకూడను కాలకర్మకారణా కర్తవ్యాన్నిపురస్కరించుకొని తాను ప్రబోధించే సత్యస్వరూపుడుకృష్ణుడు. నీకురాజసూయయాగముచేయుటయే యిష్టమైన యీమూడు రాజ్యములను జయించమన్నాడు. ఈవిధమైన వాక్యాన్నిపురస్కరించుకొని ప్రజలలోపలకృష్ణుడు యుద్ధోన్మాది అని చెప్పివివరిస్తూవచ్చారు. యుద్ధము చేయమనికాదు కృష్ణుడుచెప్పటము. రాజసూయా నికితగిన అధికారాన్నిపొందమని చెప్పాడు. అప్పుడుధర్మజుడు తనసోదరులతో కూడి శిశుపాలుని, దంతవక్త్రుని జరాసంధుని జయించాడు.

రాజనీతియందుకూడనుకృష్ణునియొక్క ఆదర్శమును మనంచక్కగావిచారించాలి. రాజసూయయాగము ప్రారంభించాడు ధర్మజుడు. ఒక్కొక్కసోదరునికి ఒక్కొక్క జవాబుదారి అందిం చాడు. కాని ఆసమయములోపల కృష్ణుడుకూడను ధర్మరాజువద్దకువచ్చి చేతులుకట్టుకొనినిల్చు న్నాడు. ధర్మజా! లోకరీతిగా నీవు ప్రభువు. నేనునీపాలనలోవుండేవాడను. కనుకనాకు యేదైనా ఒకసేవఅందించమని కోరాడు. కృష్ణుడు పలుకుచున్నయీపలుకులచేత కొంతవరకు ధర్మరాజుకి బాధగల్గింది. సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వశక్తిమయుడు అయినకృష్ణుడా యీవిధమైనకోరికను కోరటం. కృష్ణా యీరాజ్యమునీదికాదా! నేనునీవాడనుకాదా! సర్వమునీవలననేనాకుకల్గినది. కనుక నీవే ప్రభువు. నేను అందులోవున్నచిన్న అల్పుడిని అన్నాడు. ధర్మజా! భక్తిప్రపత్తులందు నీవుచెప్పినమాట నిజమే. కానిలోకసంబంధమైన విషయములందు మాత్రము రాజనీతి నియమములను మాత్రమే అనుసరించాలి అన్నాడు. దైవత్వమునకు సంబంధించిన నియమములుకొన్ని, మానవత్వమునకు

116088704

సంబంధించిన విషయములు కొన్ని ఆనాడుగూడను వుంటున్నవి. Individual freedom అనేది ఒకటి Fundamental Law అనేది ఒకటి. ఇది రాజ్యమునకు సంబంధించిన విషయము కనుక యే విధమైనను నాకొక సేవను అందించమన్నాడు కృష్ణుడు. అప్పుడు ధర్మజుడు చెప్పాడు బావా! నీకేదియిష్టమో అది నీవు తీసుకోమన్నాడు. నాకు యిష్టమైన దానిని నేను తీసుకోటానికి నేను నిన్ను అడగనక్కరలేదు. నీకు యిష్టమైన పనియేదో చెప్పు అది చేస్తాను అన్నాడు. కడపటికి యిరువురి మధ్య వాదోపవాదములు కాలము వ్యర్థము చేసింది. కాలమును వ్యర్థపరచక కృష్ణుడు వచ్చిన పండితులందరికి పాదములు కడిగి, వారిని లోనికి ఆహ్వానము చేయుటానికి సిద్ధముగా వున్నానన్నాడు. ఇక్కడ అహంకార నిర్మూలనకు చక్కని ఆదర్శము. మానవాభ్యుదయమైన ఆదర్శము యిక్కడ అత్యవసరము. ఇంత శక్తిమంతుడైన శ్రీకృష్ణుడు యీ విధమైన అల్పకార్యములో ప్రవేశించటమా అనే విషయాన్ని మనము విచారించరాదు. లీడరైన వ్యక్తి అన్నిటియందు తాను లీడ్ చెయ్యాలి. మానవులకు ఆదర్శమును నిరూపించే నిమిత్తమై కృష్ణుడు ప్రతిరంగమందు ప్రతి విషయమునందు యీ విధమైన ఆదర్శమును అందిస్తూ వచ్చాడు. పాండవులపై నున్న ప్రేమవల్ల, వారి సోదరత్వము భిన్నాభిన్నము కాకుండా వుండే నిమిత్తమై, అనేక పర్యాయములు తాను కాపాడుతూ యీ విధమైన ఆదర్శాన్ని నిరూపిస్తూ వచ్చాడు.

యుద్ధమునకు పూర్వము కృష్ణుని రాయబారిగా పంపుటకు అందరూ అంగీకరించారు. కృష్ణునకు పాండవులకు వుండిన సన్నిహిత సంబంధ బాంధవ్యమనేది హృదయంతో హృదయం చేరినటువంటిది. కేవలము బంధుత్వముతో గాని, రాజకీయముతో గాని చేరిన సంబంధం కాదు. కృష్ణునికి పాండవులపై యెంత ప్రేమయో పాండవులకు కూడను కృష్ణునిపై అంత ప్రేమ. విధిలేక కృష్ణుని తప్ప యింకొకరిని పంపుటకు వీలులేకపోయింది. కనుక పాండవులకు రాయబారిగా హస్తినాపురం చేరాడు. కృష్ణునికి స్వాగతం చేసే నిమిత్తమై దుర్యోధన దుశ్శాసనాదులు కుట్రతో కుత్సితమైన ప్రేమచేత అనేకరకములైన వైభవములను నిర్మించారు. కృష్ణుడు రథమునుండి దిగేటప్పటికి దుర్యోధన దుశ్శాసనులు తమ వసతి గృహముల్లోనే నివసింపవలెనని తమ ఆతిథ్యమును స్వీకరింపవలెనని ప్రార్థించారు. అక్కడ కూడను సోదరులకు రాజనీతిని చక్కగా బోధించాడు. దుశ్శాసనా! నేను రాయబారిగా వచ్చినవాడను. నా కార్యము పూర్తి అయిన తరువాతనే నేను నీ యొక్క అతిథిగా వుంటాను అంతవరకు వుండుటకు వీలుకాదన్నాడు. ఇది ఫలించిన తరువాతనే విందు ఆరగిస్తానన్నాడు. అంతకు పూర్వమే నేను మీ వసతిగృహమును, మీ విందును స్వీకరించుటకు వీలుకాదన్నాడు. ఈ విధంగా కఠినంగా చెప్పి రాజనీతిని వారి దృష్టికి తెప్పించి విదురుని యింటికి వెళ్ళాడు. ఆనాడు సామాన్య మానవులు భావించినట్లుగా విదురుడు కూడను అట్లే భ్రమించాడు. కృష్ణా తాము సర్వజ్ఞులై, సర్వశక్తిమయులై మీరు యీ అల్పకార్యమునకు యెట్లు అంగీకరించారు. పాండవులు యేరీతిగా మిమ్ము పంపినారు. కౌరవులు చాలా దుర్మార్గులు. దుష్టబుద్ధిచేత అనేక చిత్రములు పన్ని తమను యెన్నివిధములైన హింసలకైనా గురిచేయగలరు. ఇన్ని తెలిసికూడా మీరు యేవిధముగా యిక్కడకు వచ్చారన్నాడు.

116088705

అప్పుడు కృష్ణుడు చెప్పాడు. విదురా! నాకు తెలియని విషయం కాదిది. ప్రజాక్షేమునిమిత్తమై, లోకకళ్యాణనిమిత్తమై, నేను అనేక విధములైన పనులు చేయవలసి వస్తుంది. నా తత్వము యెవరు గుర్తించలేరు. నా భావములన్ని కూడను ధర్మసంస్థాపన నిమిత్తమై. పవిత్రమైన పాండవుల అన్యోన్యతకు యేమాత్రము అడ్డురాకూడదు. ఆ కుటుంబము యొక్క యేకత్వాన్ని సంరక్షించటము నా ప్రధానకర్తవ్యము. పాండవులయందున్న సోదరత్వమే ఛిన్నాభిన్నమైన జగత్తు నాశము కాగలదు. ఇట్టి లోకకళ్యాణ నిమిత్తమై యిట్టి కార్యము నందు కూడను నేను ప్రవేశించుటకు సిద్ధమే అన్నాడు.

విందారగించి సభలో ప్రవేశించాడు. అక్కడకు వెళ్ళి తక్షణమే కృష్ణునికి ఉన్నతాసనం చూపించారు దుర్యోధన దుశ్శాసనులు. కృష్ణుడు సభలో ప్రవేశించిన తక్షణమే ఆ సభలో వున్న ఋషులు, రాజులు, సామంతులు, అందరు లేచి నిల్చున్నారు. భీష్ముని, ద్రోణాచార్యుని సహాయంచేత ధృతరాష్ట్రుని కృష్ణుని దగ్గరకు తెచ్చి చేతులు పట్టుకొని స్వాగతం చేయించి, ఉన్నతాసనంపైన కూర్చోమని కోరాడు. అక్కడ కృష్ణుని యొక్క సంభాషణలు మానవునికి ఆదర్శవంతములుగా నిరూపిస్తూ వచ్చాయి. రాజా ప్రజలు కూర్చుండిన తరువాతనే నేను కూర్చుంటాను కాని దానికి ముందు నేను కూర్చుండుటకు అధికారము లేదు. ప్రజలందరు కూర్చున్నారు. అప్పుడు కృష్ణుడు నిల్చుని నేను రాయబారిగా వచ్చిన కార్యాన్ని మొట్టమొదట జరపాలి అన్నాడు.

ధృతరాష్ట్రునివైపు తిరిగి రాజా! నీ ఆజ్ఞానుసారము పాండవులు పన్నెండు సంవత్సరములు అరణ్యవాసము ఒక సంవత్సరము అజ్ఞాతవాసము గడుపుకొని వచ్చారు. నీవు ఆనాడు యిచ్చిన మాటను యీనాడు దక్కించుకోమన్నాడు. ఈ అరణ్యవాసము, అజ్ఞాతవాసము పూర్తి చేసుకొని వచ్చాక మీ రాజ్యము మీకిస్తానని వాగ్దానము చేశాడు ధృతరాష్ట్రుడు. కనుక న్యాయంగా నీవు చెప్పినట్లుగా నీవు చేయటం బాధధర్మం అన్నాడు. నీ సత్యాన్ని నీవు నిల్పుకోమన్నాడు. అంతేకాదు పాండవులు మహాపవిత్రులు, ధర్మమూర్తులు. నేటికి కౌరవులపై వారికే మాత్రము కోపముగాని, ద్వేషముగాని లేదు. నేను బయలుదేరి వచ్చే సమయంలో నా రెండు చేతులు పట్టుకొని ధర్మజుడు ప్రార్థించాడు. తానేమైనా తెలిసో తెలియకో చేసిన తప్పులుంటే క్షమించమని కోరమని చెప్పాడు. ఒకవేళ స్వయముగానే వచ్చి తన తప్పులను క్షమించమని కోరటానికి మీరు అంగీకరిస్తే నేను స్వయముగా వెళ్ళి అతని పాదములు పట్టుకుని క్షమించమని కోరుతానని చెప్పాడు. కనుక పాండవులు యిన్ని విధములైన విశ్వాసముల చేతను, ధర్మము చేతను వారు వర్ధిల్లుతున్నారు. ఇలాంటి పాండవులపైన ద్వేషము పూనటం న్యాయం కాదు. ఈ మాటలు విన్న తక్షణమే ధృతరాష్ట్రుడు ప్రశ్నిస్తున్నాడు. ఒకే అన్నదమ్ముల బిడ్డలం మేము. కృష్ణా! నీకు సర్వులూ సమానమే కదా! ఇది ఒకే కుటుంబము ఒకే రాజ్యము. కాని కౌరవులను ఒక దృష్టితో, పాండవులను ఒక దృష్టితో చూడటం యిది నీకు మాత్రం న్యాయమా అన్నాడు. అక్కడున్న సత్యాన్ని చక్కగా విపులంగా విడమర్చి ధృతరాష్ట్రునికి హితవు చేశాడు. కఠినముగా వున్న సత్యాన్ని చక్కగా చెప్పాడు. ధృతరాష్ట్రా పాండవులకు, కౌరవులకు యేమాత్రము పొత్తు కుదరదు. వారికి వీరికి యే విధమైన compare చేయటానికి వీలుకాదు. పాండవులు ధర్మస్వరూపులు. వారి మధ్యనెంతో

116088706

ప్రాణసమానంగా వుంటున్నాను. వారికి నాకు వున్న సంబంధ బాంధవ్యము యెలాంటిదో చెబుతాను వినమన్నాడు ఒకదేహమునకు అనేక అంగములుంటున్నాయి. నా దేహము లోపల ధర్మజుడు తలవంటివాడు. రెండు భుజములు కూడను అర్జునుని వంటివాడు. నా ఉదరమే భీముడు. నా రెండు పాదములే నకుల సహదేవులు ఇలాంటి దేహము లోపల కృష్ణుడు Heart గా వుంటున్నాడు. కనుక దేహమునకు గుండెకు యెలాంటి సంబంధ బాంధవ్యము వుందో నాకు, పాండవులకు అలాంటి సంబంధ బాంధవ్యమన్నాడు.

ఈ మాటలు విన్నంతనే దుర్యోధన దుశ్శాసనుల కండలు కరగాయి. కండబలము వున్న తవరకు తనలో క్రౌర్య్య వుంటుంది. పొగరు వుంటుంది. కనుక దుష్టులైన కౌరవులకు యీ విధమైన గుణము ఉసహజమే. కడు అనేక విధములైన దీనితో సభామధ్యమునకు దుర్యోధన దుశ్శాసనులు యేతెంచారు. కాని ధృతరాష్ట్రుడు తాను విశ్రాంతి కావాలని ఆశించాడు. అనగా యేమిటి? ఈ కుమారుల మధ్య సంభాషించుటము తనకు ఇష్టము లేకనా. కృష్ణుని ప్రత్యేకంగా పిలిపించుకొని సంభాషించాలని అతని ఆశ. ఒక రూములో పో యిక్కర్చున్నాడు ధృతరాష్ట్రుడు. ఆ సమయము పురస్కరించుకొని కృష్ణుడు కూడా ప్రవేశించాడు. కృష్ణుని రెండు చేతులు పట్టుకొని యీ అంధుడైన ధృతరాష్ట్రుడు ప్రార్థిస్తున్నాడు. కృష్ణా నా కుమారులు దుష్టులు దుర్మార్గులు నాకు తెలుసు. ఈ పుత్ర వ్యామోహమనేది నన్నింత అజ్ఞానములో ముంచుతున్నది. పాండవులు చాలా ధర్మస్వరూపులే. వారి న్యాయము, వారి సత్యము, వారి ప్రవర్తన ఆదర్శవంతమైనదే. కాని నేను యేమో దీనికి ధిక్క రించలేకపోతున్నాను అన్నాడు. కృష్ణుడు కఠినంగా చెబుతూ వచ్చాడు. ధృతరాష్ట్రా! పుత్రవ్యామోహం వుండటం మంచిదే. కాని మితిమీరిన పుత్ర వ్యామోహం వుండటం వల్ల గతి తప్పుతుంది. మన శరీరము నుండి వెలువడిన మలమూత్రాదులను మనం శుభ్రం చేసుకోటం లేదా. అప్పుడు ధృతరాష్ట్రుడు చెప్పాడు. స్వామి అవి జడమైనవి. నా కుమారులు చైతన్యమైనవారు. నా దేహము నుండి పుట్టిన కుమారులపై నేనే విధంగా ద్వేషం పెట్టుకోటం. దుష్టత్వాన్ని యెలాంటి అభిమాన మమకారము లేకుండా త్యజించాలి అన్నాడు కృష్ణుడు. పుత్రుడుగాని పతిగాని, తల్లిదండ్రులుగాని యెవరైనాసరే దుర్మార్గములో ప్రవేశించినప్పుడు వారిని త్యజించటం అత్య వసరం అన్నాడు. సాధ్యమైనంత వరకు వారిని మార్గములో పెట్టటానికి బోధిస్తూ మొట్టమొదట కృషి సల్పాలి. దీనికి మీరిన తరువాత వారిని త్యజించటమే ధర్మము అన్నాడు.

ఈ విధముగా సంభాషణ జరిగిన తరువాత తిరిగి రాయబారం యేమాత్రం కుద రదని నిశ్చయించుకున్నాడు కృష్ణుడు. ఇక సభలో ప్రవేశించలేదు. రథమునెక్కాడు. తిరిగి వెను కను వచ్చాడు. ఇక్కడ పాండవులు యే విధంగా బాధపడుతున్నారు. సాక్షాత్తూ భగవంతుడైన కృష్ణుని మా రాయబారిగా యీ కౌరవుల దగ్గరికి పంపించితిమే ఈ దుర్మార్గులు ఆ కృష్ణపరమాత్మను యేమి చేస్తారో యే విధముగా పరాభవము చేస్తారో, యిన్ని కష్టములకు గురిచేస్తారో అని వారు ఆహారము వదలిపెట్టి చాలా తపిస్తూ వున్నారు. కృష్ణుని రథము చూచిన తక్షణమే, కృష్ణుడెక్కడా అని వచ్చారు. దుర్మార్గులు భగవంతుడనే భావము విసర్జించి, యెన్ని విధములైన దుష్టప్రవృత్తులకైనా సిద్ధమవుతారు. కృష్ణుని యొక్క నగుమోము చూచిన తక్షణమే పాండవులు చాలా ఆనందించారు. రాయబారమేమైనదని యెవరు ప్రశ్నించలేదు.

116088707

కృష్ణా నీ క్షేమంగా వస్తే మాకదే చాలు అన్నారు. నిజముగా వారికి సంబంధించినవి పూర్తిగా మరచిపోయారు. కృష్ణునిపై యెంతో ప్రేమ వుండినప్పుడే కృష్ణుని క్షేమాన్ని అంత కోరుకుంటారు. ధర్మజుడు మొదట అతనిని ఆలింగనం చేసుకున్నాడు. తరువాత అర్జునుడు, భీముడు. వారు ఆనంద బాష్పముల చేత అతనిని ఆలింగనం చేసుకుంటున్నారు. నకుల సహదేవులు యిద్దరు కూడ వెళ్ళారు. చిన్నవారు ఒకరు ఒక వైపున, యింకొకరు మరొక వైపున కృష్ణుని కరచుకొన్నారు. ఆ సోదరులు చెబుతున్నారు. సహదేవుడు అందరికంటె చిన్నవాడు. మా బావ సుఖముగా తిరిగి వచ్చె యిదియే పది వేలు. నిన్ను రాయబారిగా పంపటం నాకు యేమాత్రం యిష్టం లేదు. కాని ప్రయాణమై వెళ్ళే సమయంలో 'వద్దు' అంటే అది అశుభంగా తోస్తుందో యేమిటో అందులో పెద్దలైన ధర్మజుడు, అర్జునుడు, భీముడు కూడ అంగీకరించారు. కాని తిరిగి వచ్చేంత వరకు నాకు భయంగానే వుంది. నాకు సంధి జరిగినా సరియే, యుద్ధము జరిగినా సరియే, నా ప్రాణం పోయినా సరే. నా కృష్ణుడు క్షేమముగా వుండాలి అన్నాడు. ఇంత చిత్రప్రేమతో వుండేటువంటి వారు పాండవులు.

'యద్భావం తద్భవతి' ఆ భక్తుల హృదయాన్ని పురస్కరించుకొని భగవంతుడు కూడను ఆవిధమైన భావంతో వుంటూ వుంటాడు. భక్తుల క్షేమము, భక్తుల అభివృద్ధి, లోక కళ్యాణము సంకల్పములో వుంచుకొని కృష్ణుడు యిది మంచి యిది చెడ్డ అని, యిది చేయతగినదా యిది చేయతగనిదా అనే విచారణ లేకుండా, చిన్న విషయంలో కూడా తాను ప్రవేశిస్తూ వుంటాడు. ఈ లోకము గౌరవ మర్యాదలను తాను యేమాత్రం లక్ష్యం చేయడు. తన కర్తవ్యం భక్తరక్షణ, భక్తుల మనోభీష్టములు నెరవేర్చటమే. అది అమితమైనది కావచ్చు, అధికమైనది కావచ్చు. మీ దృష్టిలో అది అల్పము, అధికము గాని భగవత్‌సృష్టిలో అన్నీ సమానమే. దోషమును పరిమార్చు నిమిత్తమై, మనుషులను మంచిమార్గములో పెట్టు నిమిత్తమై అనేక విధములుగా మానవ ఆదర్శాన్ని అందించి, వారిని ఉన్నతమైన దైవమార్గములో ప్రవేశపెడుతూ వుంటారు. భగవంతుడు యిలాంటి చిన్న కార్యములు చేయటమా, యిలాంటి అల్పమైన కార్యములలో ప్రవేశించటమా అని మీ భావములో ప్రవేశించవచ్చు. మీరు లోకదృష్టి వుండినవారు కనుక మీకు అల్పము, అధికము అనే బేధము. భగవంతునిది ప్రేమదృష్టి కనుక అల్పము, అధికము అనే భేదము యేమాత్రము వుండదు.

అర్జునుడు చాలా నిస్పృహ చెందాడు. తాను జీవించాలని యేమాత్రం అనుకోలేదు. నా జీవితము యీనాటితో అంతము చేసుకోవాలని సంకల్పించుకున్నాడు. ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. సర్వజ్ఞుడైన కృష్ణుడు ఆనాడు గుర్తించి అర్జునుని గృహమునకు విందుకు పోయాడు. అర్జునునితో యీనాడు మీ యింట్లో నేను విందు ఆరగిస్తానన్నాడు. అర్జునా నీకో విషయం చెప్పటానికే నేనింత ఆత్రుతతో వచ్చాను అన్నాడు. సుభద్ర మొదలైన అందరూ కూర్చున్న సమయం చూసుకున్నాడు కృష్ణుడు. ప్రత్యేకమైన గదికి పిలిపించాడు. తలుపు బిగించాడు. క్రిందికి వంగి అర్జునుని పాదములు గట్టిగా పట్టుకున్నాడు. స్వామి యేమిటి యీ అపచారము. నేను యేమి పాపం చేశాను. ఎందుకీ విధంగా మరు చేస్తున్నారన్నాడు. అర్జున ఫల్గుణ, పార్థ, కిరీటి, శ్వేతవాహన, భీభత్స, విజయ, సవ్యసాచి అనే యిన్ని బిరుదులు నీవు సంపాదించు

116088708

కనియీ తుచ్ఛమైన ఆత్మహత్యకు నీవు పాల్పడటం యిది మంచిది కాదన్నాడు.

పాండవులలో అగ్రగణ్యుడు. అనేకవిధములైన కష్టములకు నష్టములకు దుఃఖములకు తానుయెదుర్కొని గాండీవమును సాధించినవాడు అర్జునుడు. నీవు యింద్రియములకు యజమాని కావలెగాని యింద్రియములకు దాసుడు కాకూడదు. నీ మనసుకు నీవు దాసుడైనావు యీనాడు. నీ యింద్రియములకు నీవు దాసుడైనావు. కాదు కాదు. ఇంద్రియములు, మనసు నీ దాసత్వాన్ని అనుభవించాలి. నీవు వీటన్నిటికి గురువులు కనుక యీనాడు నాకు ఆత్మహత్య అనేది నా జీవితములో యేనాడు నేను సంకల్పించను అని మాట యివ్వమన్నాడు. ఏవిధంగా అనగా నీ ప్రాణమే నా ప్రాణము. ఏకోవసి సర్వభూతాంతరాత్మ. అందరియందు వుండినది నేనే. మమైవాంశో జీవలోకే జీవభూత సనాతనః. సనాతనము నుంచి నేను సర్వజీవులయందు ఒక ప్రాణరూపంలో వుంటున్నాను. కనుక అర్జునా! ఆత్మహత్య అనగా నీ ప్రియమైన కృష్ణుని నీవు చంపినవాడవౌతావు అన్నాడు. అయ్యో స్వామీ! యిన్ని విధములైన అంతరార్థములను గుర్తించుకొనలేక అయోగ్యుడనైనాను. అజ్ఞానిని క్షమించుము. ఇంక జీవితములో నేను యేనాడు యిలాంటి సంకల్పము చేయను అన్నాడు. ఈ విధముగా పాండవులను క్షణక్షణము సంరక్షించే నిమిత్తమై అనేకవిధములైన చేయరాని అల్పకార్యములలో తాను ప్రవేశించాడు.

ఒకనాడు ఘోరమైన యుద్ధము జరుగుతూవుంది. ఆనాడు సాయంకాలము భీష్ముడు ప్రతిజ్ఞ పట్టాడు. అంటే అది నెరవేరక తప్పదు. రేపటి సూర్యాస్తమానము లోపల పాండవులనందరిని హతమారుస్తానని ఒక వాగ్దానం చేశాడు. పాండవులకు తెలుసు భీష్మప్రతిజ్ఞ అది నెరవేరక తప్పదని. ఈ వార్త ద్రౌపది చెవిలో పడింది. అయ్యో రేపటి నుండి నాగతి యేమౌతుంది. ఉన్నది ఒక్కటే మార్గము ఆమె కృష్ణా! కృష్ణా! కృష్ణా! ఆపద్బాంధవా అని ప్రార్థించింది. ఆరాత్రి లోపల కృష్ణుడు అక్కడకు చేరుకున్నాడు. కృష్ణుని పాదము పట్టి అనేకవిధములుగా ప్రార్థిస్తూ వచ్చింది. కంటిధారలు కాలువలై పారుతూ వచ్చాయి. అప్పుడు కృష్ణుడు చెప్పాడు అమ్మా! యింక యేమాత్రం దీనికి విరుద్ధంగా చేయటానికి వీలుకాదు. అతను భీష్ముడు. పరమభక్తుడు. అతని వాక్యాన్ని కూడను నేను నెరవేర్చాలి. కేవలం సామాన్యమైన మానవుడే కాదు. ఘాటియైన గంగాపుత్రుడు. కొన్ని యుక్తులు మాత్రము నీకు బోధించటానికి ప్రయత్నిస్తాను అన్నాడు. భీష్ముడు ప్రతిజ్ఞ చేశాడు కాని ధర్మమూర్తులైన పాండవులను సంహరించటానికి తన మనసు అంగీకరించలేదు. కనుక యేమాత్రం నిద్రపోగలేదు. ఆహారం పుచ్చుకోలేదు. నిద్రించక అటు యిటు తిరుగుతున్నాడు తన గుడారంలో. ద్రౌపదికి చెప్పాడు కృష్ణుడు. నేను చెప్పినట్లు చేయమన్నాడు. నీవు ముందు నడు నేను వెనుక వస్తాను భీష్ముని గుడారం దగ్గరకు వస్తాను. ఇంక ఆ గుడారం కన్పిస్తూ వుండాది. అప్పుడు ద్రౌపదీ నీవు కాళ్లకు తొడుక్కున్న చెప్పులు వదలిపెట్టమన్నాడు. ఆమె కృష్ణుని ఆజ్ఞను శిరసా వహించింది. ఆ చెప్పులు తన వస్త్రములో చుట్టుకున్నాడు. తన చంకలో పెట్టుకున్నాడు. నీవు తక్షణమే వెళ్లి భీష్ముని పాదములపైన పడు అన్నాడు. అతను యేదో విధమైన యోచనలో వుండే సమయాన్ని పురస్కరించుకొని ద్రౌపది వెళ్లి భీష్ముని పాదములపై పడింది. భీష్ముడు తన సహజధోరణిలో ధీర్ఘ

116088709

సుమంగళీభవ అని ఆశీర్వదించాడు. ద్రౌపది అని అతనికి తెలియదు. పితామహా నేను దానినిమిత్తమై మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. దానికోసమై వచ్చాను అంది. అతని మనసు చాలా యిదైపోయింది. నిన్నటి దినము నేను చేసిన ప్రతిజ్ఞయేమిటి యీనాడు ద్రౌపదికి యిచ్చిన వాగ్దానమేమిటి? రెండును పరస్పరవిరుద్ధముగా తోస్తున్నాయి. కొంతయోచించి బిడ్డా రమ్మని దగ్గరకు పిలచి యీ యుక్తిని నీకు చెప్పిన వారెవరు అన్నాడు. ఈలోపున కృష్ణుడు చంకలో ఆ చెప్పులు పెట్టుకొని లోపలకు ప్రవేశించాడు. కృష్ణా లీలలు అంటే నీకే చెల్లు. భక్తసంరక్షణ నీకే చెల్లు. నీ యుక్తులు, ప్రయుక్తులు నీకే చెల్లు. లోకులు యుక్తులు పరులను బాధించే నిమిత్తమై పన్నుతారు. కాని నీవు లోకాన్ని రక్షించే నిమిత్తమై నీ యుక్తులు పన్నుతావు. కృష్ణా నీకు సాటి నీవే. అన్నాడు. ఈ వాగ్దానము యిచ్చిన తరువాత భీష్మునికి చాలా ఆనందముగా వుంది. భీష్మునికి అప్పుడు వేసింది ఆకలి. కృష్ణా నీవు యేదో తెచ్చావే నాకు కొంచెం యివ్వు అని అడిగాడు భీష్ముడు. కృష్ణుడు అప్పుడు తన అంగవస్త్రములో చుట్టుకున్న చెప్పులు క్రిందపెట్టాడు. ఏమిటి స్వామీ! యెక్కడవి చెప్పులు అని అడిగాడు. భీష్మా నీవు యేదో యోచన చేస్తూ అటూ యిటూ తిరుగుతున్నావు నేను చూశాను అన్నాడు. ఈ ఆడవారు వేసుకునే చెప్పులు కొంత ధ్వని నిస్తూ వుంటాయి. అందులో Royal family వాళ్లు వేసుకునే చెప్పులు మరింత శబ్దాన్ని యిస్తూ వుంటాయి. ఆ శబ్దము విన్న తక్షణమే నీవు కొంత చూడవచ్చు. కనుక ఆ శబ్దము నీకు వినిపించకుండా వుండే నిమిత్తమై దీనిని నేను చంకలో పెట్టుకొని వచ్చాను అన్నాడు. భీష్ముడు కంటి ధారలు కారుస్తూ భక్తరక్షణనిమిత్తమై భగవంతుడు భక్తుల చెప్పులను కూడ మోస్తాడా ఓ కృష్ణా నీకు సాటి నీవే నని ప్రార్థించాడు. కనుక భగవంతుడు యిది చేయవచ్చును, యిది చేయరాదు అనేది ఒక్కటీ లేదు. ఎక్కడ చూచినా తానే వుండినప్పుడు యేది చేయవచ్చును, యేది చేయరానిది. ఏది చేసినా కూడా తన నిమిత్తమై కాదు. దైవము మానవ ఆదర్శాన్ని నిరూపించే నిమిత్తమై అనేక రకములైన లీలలు ప్రదర్శిస్తూ వుంటాడు.

ఒకానొక సమయములోపల కృష్ణుడు పాండవులతో సంభాషిస్తూ వచ్చాడు. కాని అందులో అర్జునుడు కొన్ని విషయములు అంగీకరించలేదు. అంగీకరించకపోయినప్పుడు కృష్ణుడు కొంచెం కోపము వచ్చినట్లుగా నటించాడు. ఆ సభనుంచి విడచి వెళ్లాడు. కొంత దూరము పోయాడు. ఈలోపున భీముడు, ధర్మరాజు, నకుల సహదేవులు అర్జుననిపై బడ్డారు. మన ప్రాణసమానమైన కృష్ణుని పరాభవము చేస్తావా! యీ సభలోపల అతనిని అవమానము చేస్తావా! అతని ఆజ్ఞను యెందుకు వుల్లంఘించితివి అని అతనిని అనేక విధములుగా విమర్శిస్తూ వచ్చారు. ఈ సోదరుల విమర్శలను భరించలేక కృష్ణుని లోలోపల ప్రార్థించుచూ వచ్చాడు. ఉన్నట్టుండి బయటకు వెళ్లిన కృష్ణుడు వెనుకకు తిరిగి వచ్చాడు. మానవుల స్వభావము చంచలము. అభిమానమధికము. అందులో తెలివితేటలు కల్గినవారికి అమితంగా అభిమానము. ఈ తెలివితేటలు కల్గినవారు దేనినీ విశ్వసించరు. నీకు తెలివితేటలు అధికంగా వుండటంచేత నీవు ముందు వెనుకలు యోచించక పొరపాటు పడ్డావు. ఇంక దయయుంచి నీ తెలివితేటలను వుపయోగపెట్టవద్దు. దైవాజ్ఞను శిరసావహించి నీవు నడచుకో. అప్పుడే అర్జునుడు చెప్పాడు 'కరిష్యే వచనం తవ' కృష్ణా యింక నీ ఆజ్ఞను శిరసావహిస్తాను అన్నాడు. ఇప్పుడు నీవు నాకు భక్తుడవు.

116088710

అంతేకాని చెప్పినట్లు చేస్తానని చెప్పి, తాను చేయకుండాపోతే యింతకంటె దైవద్రోహం మరొకటిలేదు. యీనాడు చెప్పేవారు అందరూవుంటున్నారు. కాని చేసేవాడు ఒక్కడూ లేడు. మనం చెప్పినట్లు చేయటానికి తగినట్లు సిద్ధంగావుండాలి. అప్పుడే దైవానుగ్రహం అందుకోటానికి గాని, పొందుకోటానికి గాని అర్హులమవుతాము.

కడపటి దినము యుద్ధము పూర్తయింది. కర్ణుడు వేసిన అస్త్రముల చేత అనేకవిధములైన సైన్యమంతా కూలబడిపోయింది. ఆనాడు యుద్ధము నిల్పివేశారు. పాండవులకు విజయము, కౌరవులకు అపజయము అన్నారు. ఆనందోత్సాహములో వస్తున్నారు యింటికి అర్జునుడు కృష్ణుడు. ఇక్కడ అర్జునునకు కొంత అహంకారము ప్రవేశించింది. ఈనాడు యుద్ధములో నేను విజయాన్ని సాధించుకున్నాను అనుకున్నాడు. తాను రాజు, కృష్ణుడు కేవలం ఒక సారథిగా భావించుకున్నాడు. ఈనాటి కాలానుగుణ్యముగా యెవరైనా కారు డ్రైవరు కారు నడుపుతూంటే, డ్రైవరు దిగి యజమాని తల్పు తలుపు తీసిపట్టుకున్నప్పుడే యజమాని క్రిందికి రావటము. ఇలాంటి పద్ధతి ఆనాడు కూడా వుండేటువంటిది. అప్పుడు నేను ఒక రాజు, కృష్ణుడు కేవలం ఒక డ్రైవరు అనుకున్నాడు. కృష్ణుడు చెప్పాడు బావా! దిగమన్నాడు. కానీ యీ అహంకారము లోపల ప్రవేశించింది కనుక అర్జునుడు చెప్పాడు బావా మీరు ముందు దిగండి అన్నాడు. లేదు లేదు నీవు ముందు దిగు అని కృష్ణుడు చెప్పాడు. ఇరువురికి వాదం జరుగుతూ వచ్చింది. అర్జునునికి భయమేర్పడింది. సర్వజ్ఞుడు సర్వశక్తిమంతుడు అయిన కృష్ణుడు కడపటికి యేం చేస్తాడో యేమో, కనుక నోరుమూసుకుని దిగాడు. అందరిని లోపలికి వెళ్ళమని చెప్పాడు కృష్ణుడు. ఏమియీ వింత. వరండాలో కూడా నిల్చోటానికి వీల్లేదా అన్నాడు అర్జునుడు. వెళ్ళు, వెళ్ళు అని చెప్పి గర్జించాడు కృష్ణుడు. అందరూ లోపలికి వెళ్ళారు. అర్జునుడు కిటికీలోనుంచి చూస్తున్నాడు. కృష్ణుడు ఒక్క తూరి దుమికినాడు. కృష్ణుడు దూకిన తక్షణం రథం కాలిపోయింది. అర్జునుడు చూచాడు. ఏమిటి స్వామీ యీ విచిత్రము. అందుకోసమేనయ్యా నిన్ను లోపలికి పొమ్మంది. ఈనాడు కర్ణుని అస్త్రములన్నీ కూడను నా కాళ్ళక్రింద పెట్టుకున్నాను. నేను ముందు దిగితే రథము కాలిపోయేడిది. నీవును కాలిపోయేడివాడవు. పాండవుల యొక్క క్షేమనిమిత్తమై యిన్ని రకములైన ఆటలు ఆడుతున్నానన్నాడు. భగవంతుడు యేమి చేసినా, యేమి చెప్పినా, యేది చూపినా భక్తసంరక్షణానిమిత్తమై కాని తనస్వార్థం కాదు. కాని అల్పభావములు కల్గినటువంటివారు యీ అల్పభావములందే ప్రవేశిస్తుంటారు. భగవంతుడు, భగవంతుడు అనుకున్నంత మాత్రమున మన భక్తిప్రపత్తులు అధికం కావు. భగవంతుని యందు ఆదర్శవంతమైన మానవత్వాన్ని మనం సందర్శించాలి. అప్పుడే మానవుడౌతాడు.

మానవతాశక్తిని మనము పోషించుకోవాలి. మానవాకారము వుంది కాని మానవసంకల్పము లేదు. మానవ విలువలు మనం సంపాయించినప్పుడే మనం మానవులమౌతాము. కేవలం మనము మనిషి అని అట్లు సందర్శిస్తున్నాము. అన్నవి చూపిస్తున్నాము. మనిషి మనిషి మనిషి. ఈ మనిషి అనేపదము యెక్కడనుండి వచ్చింది. మనసు నుండి వచ్చినవాడు కనుక యితనికి మనిషి అని పేరు వచ్చింది. మనసుతో కూడినవాడే మనిషి. మనసంటే యేమిటి? సంకల్పవికల్పముల యొక్క చేరికే మనస్సు. ఈ సంకల్పవికల్పములెక్కడనుండి వచ్చినవి. నిత్యజీవితములో మనం ఆచరించే కృత్యముల వల్ల వచ్చినవి. కనుక ఆచర

11608871

విశుద్ధమైనప్పుడే మనమనసు శుద్ధమవుతుంది. మనసుశుద్ధమైనప్పుడే మనిషి మనిషిగా బ్రతుకగలడు. కనుక మనిషంటే కేవలం ఆకారంకాదు. మనసుయొక్క స్వరూపమే మనిషి. కనుక యీమనసుకు సంకల్పాన్ని పవిత్రమైన సంకల్పంగా నిరూపించుకోవాలి. ఈ సంకల్పముచేత శుద్ధమైన ప్రవర్తనలో వుంటుంది. నడతలో వుంటుంది. నడతను బట్టి నీతి. పవిత్రమైన, పరిశుద్ధమైన, పరోపకార సంబంధమైన యీమూడింటి సమ్మిళిత భావస్వరూపమే మన మనస్సు. మన నడతలో పవిత్రత వుండాలి. పరోపకారసంబంధమైనదిగా వుంటుండాలి. మానవత్వాన్ని వికసింపచేసుకోటానికి ప్రయత్నించాలి.

భగవంతుడు కూడను మానవాకారములో మానవుల మధ్యనే జన్మించాడు. ఈ మానవాకారం ధరించిన దైవమందు, మానవాదర్శమును మనమునిరూపించినప్పుడే మనము సరైన భక్తులమౌతాము. కేవలం పూజించటం ప్రధానంకాదు. ఆరాధించటం ప్రధానముకాదు. అర్పితంగావించటం ప్రధానంకాదు. ఆచరించి ప్రదర్శించాలి. కనుక ఆచరణలో అభివృద్ధిగావించుకొని ఆదర్శాన్ని నిరూపించుకోవాలి. కృష్ణుడు నైతిక, భౌతిక, ధార్మిక, ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక సంబంధమైన మార్గములన్నింటియందు ఆదర్శాన్ని నిరూపిస్తూవచ్చాడు. ఇది ఒక దైవత్వమునకే తప్ప అన్యులకు సాధ్యంకాదు. అట్టిసర్వాదర్శకుడైన దైవత్వాన్ని దైవముగాభావించి మానవునిగా ఆదర్శవంతమైన ప్రక్రియలను మనం అనుసరించాలి. పిల్లలతో ఆడుతాడు పాడుతాడు. పెద్దలతో బోధిస్తాడు, అనుసరిస్తాడు. ఆయాదేశకాలపరిస్థితులను పురస్కరించుకొని తను ప్రవర్తిస్తాడు. దేశకాలము అతీతమైనప్పటికి ఆకాలానుగుణ్యముగా తాను ప్రవర్తించటానికి ప్రయత్నిస్తాడు. అధికారమునకు, త్రిలోకములకు, త్రిగుణములకు అతీతమైనవాడు భగవంతుడు. కాని భౌతికదేహము ధరించటముచేత మానవులకు భౌతికమైన ఆదర్శమును నిరూపించాడు.

మానవుడను, మానవుడను అని అనుకోటం కేవలం అర్ధసత్యం మాత్రమే. నేను పశువును గాను అనేటువంటిది Half Truth. ఈరెండు అర్ధములు చేరితేనే ఒక నిజసత్యమౌతుంది. కనుక నేనుమానవుడను అనేవిశ్వాసమును ఒకవైపున నేనుపశువును కాను అనేవిశ్వాసము యింకొకవైపు యీరెండింటిని మనం సమకట్టాలి. ఈరెండింటి యొక్క చేరికయే మానవుడు. అప్పుడే మానవతా విలువలు అభివృద్ధి అవుతాయి. నేను మానవుడు, మానవుడు మానవుడు అని అనుకుంటూ పశువుమాదిరి ప్రవర్తిస్తే మానవుడెట్లు అవుతాడు. దైవము యెక్కడను ప్రత్యేకముగా లేడు. ఈరూపములన్ని దైవత్వమువే. అగ్నివుంది. కొంతకాలమయ్యేటప్పటికి ఆ అగ్నికి నివురుపుడుతుంది. అగ్నినుండి పుట్టిన నివురు అగ్నినే కప్పివేస్తుంది. కాని ఆనివురు యెక్కడనుండి వచ్చింది. అగ్నినుండే వచ్చింది. అగ్నినే మూసింది. అదే రీతిగా యిదంతా దైవస్వరూపమనే అగ్నిని మానవత్వము అభిమానమనే నివురు దానిని కప్పివేసింది. కనుక యీ అభిమాన మమకారములనే నివురును మనము తీసివేస్తే మన ఆకారము స్పష్టముగా తెలస్తుంది. యీనాడు చేసే యీసాధనలన్నీ శ్రవణం, కీర్తనం, విష్ణుస్మరణం, పాదసేవనం, వందనం, అర్చనం దాస్యం, స్నేహం, ఆత్మనివేదనమ్. ఈ నవవిధ మార్గములు కేవలం మన అనాత్మను దూరం చేసుకొనే నిమిత్తమే కాని ఆత్మను సందర్శించుకునే నిమిత్తములు కాదు.

చాలామంది దైవసాక్షాత్కారం కావాలంటారు. సాక్షాత్కారమంటే యేమిటి? కప్పబడినదం తా తీసేస్తే ఆ స్వరూపకం స్వరూపకంగానే కన్పిస్తుంది. ఎక్కడికో పోయి నీవు సాధన చేయనక్కరలేదు. నీవు చేసే సర్వసాధనలు కూడను దైవం కోసం కాదు. నీ మనసుకు పట్టిన మాలిన్యాన్ని తుడిచి వేసుకోటానికి. మనసు కు పట్టిన మాలిన్యాన్ని తుడిచి వేస్తే నీవు దైవంగానే నిరూపిస్తావు. అనేకమంది ఆత్మాన్వేషణ, ఆత్మాన్వేషణ అంటారు. అన్వేషణ చేయనక్కరలేదు. ఎందుకనగా అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః. ఎక్కడ చూచి నా నారాయణుడే వున్నప్పుడు యింక యెక్కడ పోయి వెతికేది. సర్వత్రా వుండినది పరమాత్మయే. అతనిని వెదకటం యెక్కడ. తనను తాను మరచిన వానికే దైవ విశ్వాసము కుదురదు.

ఈ అహంకారమనేది మానవులలో ప్రవేశించి అనేక విధములుగా మానవుని తబ్బిబ్బు చేస్తుంది. ఈ అహంకారమెక్కడ నుండి వచ్చింది. ఆత్మ నుండియే పుట్టింది. ఈ అహంకారము నుండి పుట్టింది మనసు. ఈ మనసు నుండి పుట్టినదే వాక్కు. కాబట్టి ఆత్మకు కుమారుడు అహం. మనసు అనేటువంటిది మనుమడు. ఈ మనసుకు వాక్కు అనేది మునిమనుమడు. కనుక ఆత్మ, అహం, మనస్సు, వాక్కు అన్నీ కూడను ఆత్మతత్వములే. కనుక మన వాక్కు అనేది కేవలం మన వాక్కుగా భావించరాదు. వాక్కునే ఋగ్వేదము అన్నారు. ఈ వాక్కు అనేది భగవంతుని మునిమనుమడు. ఈ వాక్కులో కూడను భగవంతుని గుణగణములుంటుంటాయి. ఈ వాక్కునకు తండ్రియైన మనసునందు భగవంతుని గుణగణములే వుంటాయి. ఈ మనసుకు తండ్రియైన అహమునందు కూడను భగవంతుని గుణగణములే వుంటాయి. తండ్రి ప్రోపర్టీ కొడుకుకి వస్తుంది. కొడుకు ప్రోపర్టీ మనుమనికి పోతుంది. కాబట్టి కుమారుడైన అహంకు, మనుమడైన మనసుకు, మునిమనుమడైన వాక్కుకు యీ భగవంతుని ఆస్తియే పంచుకుంటూ వస్తారు.

ఒక చిన్న ఉదాహరణము చూడండి. మనకు దేహము కన్పిస్తుందా ది. ఇవే మో చేతు లంటున్నాము. యివి రెండు కాళ్లు. ఇది తల. ఇది పొట్ట. ఇంకా దీనికి యెన్నెన్నో ఉపాంగములంతా వున్నాయి. ఈ సర్వాంగములు తమ యొక్క శక్తి సామర్థ్యములు ప్రదర్శించాలంటే అన్నింటికి వున్న ఒకే ఒక అర్థము సర్వాంగములయందు సమంగా ప్రవహించేది రక్తము ఒక్కటే. ఒక చేతిని మనం కొట్టి వేయాలనుకుంటే ఆ చేతి ద్వారా చాలా రక్తం వ్యర్థమవుతుంది. కనుక మిగిలిన అంగములు బలహీనమవుతాయి. అదే విధముగానే దైవత్వము నుండి వచ్చిన సంపద సత్య ధర్మ శాంతి ప్రేమ అహింస. ఈ మానవతా విలువలను సంరక్షించుకోవాలంటే దైవము యొక్క విలువలన్నిటిని మనము ప్రవేశపెట్టుకోవాలి.

దీనినే హనుమంతుడు చక్కని ఆదర్శముగా నిరూపిస్తూ వచ్చాడు. రామా శారీరకంగా నీవు ప్రభువు. నేను దాసుడను. జీవతత్వములో నీవు బింబము, నేను ప్రతిబింబము. ఆత్మతత్వములో నీవే నేను, నేనే నీవు. దానినే అప్పుడప్పుడు స్వామి చెప్తూ వుంటారు. You are not one person, but three. The one you think you are, the one others think you are the one you really are. కనుక మనము కేవలము అల్పులమైన మానవులుగాను హీనమైన మానవత్వంగను భావించరాదు. మనం ప్రార్థన చేస్తూ వుంటాము. ఈ Hostel Boys కు అందరకు తెలుసు

116088713

భోజనం చేసేటప్పుడు ప్రార్థన చేస్తాము.

బ్రహ్మార్పణం బ్రహ్మ హవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్
బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా.

బ్రహ్మకు మనం అర్పితము చేస్తున్నాము. ఎక్కడవున్నాడు బ్రహ్మ అనే ప్రశ్న వేసుకుంటే

అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః.

వైశ్వానరుని రూపములో అందరి యందు వుంటున్నాను. నీవు భుజించిన ఆహారము జీర్ణముగావించి సర్వాంగములకు సప్లై చేస్తున్నాడు. నీకు నీవు ప్రశ్న వేసుకో. where is God. అహం వైశ్వానరో భూత్వా అనుకుంటే జవాబు నీకు వస్తుంది. కనుక దైవము సర్వులయందు వున్నాడు. హిరణ్యగర్భునకు వైశ్వానరుడని పేరు. కనుక వైశ్వానర రూపమనగా భగవంతుడే. విశ్వస్వరూపుడైనటువంటి వాడు, అణుస్వరూపుడై నీ దేహమునందు వుంటున్నాడు. చంద్రునకు మనసునకు యెటువంటి సంబంధముందో అదేవిధముగనే భగవంతునికి వైశ్వానరునకు అదే సంబంధముంటున్నది.

ఎన్నిదినములు, యెంతకాలము యీ విశ్వములో మనము జీవించి యెన్నిపనులు చేసినప్పటికి అద్వైతత్వమనే ఒక్క విశ్వాసమే లేకపోతే సర్వము బూడిదయగును. ఆ విశ్వాసమే మనకు నిజమైన శ్వాసము. ఆ విశ్వాసముతోనే మనం సమాజములో యెదుర్కోవాలి. అందరూ ఒక దైవముయొక్క సంతతి అని భావించాలి. సమైక్యతను, సమర్థతను మనము సాధించాలి. ఈ unity ని మనం సాధించినప్పుడే మనలో Purity అనేది అభివృద్ధి అవుతుంది. ఈ Purity యెప్పుడు అభివృద్ధి అవుతుందో అప్పుడు divinity మనకు ప్రాప్తి అవుతుంది. ఈ unity, Purity, Divinity కి మన ప్రవర్తనలే ప్రధానమైనటువంటివి. మన జీవితములో కమ్యూనిటీ అనేదానికి చోటు యివ్వకూడదు. మన unity మన Purity యేనాడు చిన్నాభిన్నమవుతుందో అప్పుడే మనకు కమ్యూనిటీ మనకు వస్తుంది. ఈ కమ్యూనిటీ వుండినవారే నీచులు. ఈ unity వుండినటువంటి వాడే ధీరుడు. మనమంతా ఒక్క మానవ జాతే. Cast of Humanity Religion of Love. Language of heart యీ మూడు మనము దృష్టిలో పెట్టుకోవాలి. అప్పుడే మనము జగత్తుకు ఆదర్శవంతమైన జీవితమును అందిస్తాము. మన సంకుచితమైన భావాల్నంతా దూరము నెట్టాలి. సన్నిహితమైన సంబంధ బాంధవ్యములు మనము పెంచుకోవాలి. మానవత్వాన్ని అభివృద్ధిగావించుకోవాలి. ఇదియే కృష్ణుడు చాటిన ప్రధాన సందేశము. భగవంతుని ఆటలు పెలిదలుకాని, పాటలు మొదలుకాని, మాటలు మొదలుకాని ఒక ఉపదేశములే. దీనిని యెవరు అలక్ష్యము చేస్తారో వానికంటె హీనుడు మరొకడు లేడు. వాడు అన్ని దురవస్థలకు గురౌతాడు.

ఈనాడు వైజ్ఞానికముగా యిన్నియో విధములుగా అభివృద్ధిగావించినవి. కాని యిన్ని విధములైన అభివృద్ధిగావించినప్పటికి నీ మానవుని భద్రతకుగాని, శాంతికిగాని అదియే మాత్రము వుపయోగము కాలేదు. ఒక్క ఆధ్యాత్మికములో తప్ప అన్యమార్గములో యే మాత్రము శాంతి లేదు. మనము సమాజములో యెన్నియో నేర్చుకొనవలసి వుంది. సమాజము కూడను మననుండి యెన్నియో

నేర్చుకోవలసి వున్నాయి. యీ సంబంధాన్ని మనము పెంచుకోవాలి.

ఒక చిన్న ఉదాహరణము. ఐన్‌స్టీన్ మహా విజ్ఞానవేత్త. అతని బజారు లోపలనే ఒక బాలిక mathematics నేర్చుకొనేటువంటిది. ఈ mathematics లోపల యిప్పుడు ఫెయిల్ అయిపోయినది పాపం. ఫెయిల్ అవటం మరల కల్పుకోటం యీ విధముగా తాను బాధపడుతూ వచ్చింది. ఎవరో చెప్పారు అమ్మా నీ బజారులోనే మంచి లెక్కలు తెలిసిన ఐన్‌స్టీన్ వున్నాడే అతని దగ్గరకు పోయి నేర్చుకోకూడదా అని సలహా యిచ్చారు. ఆ అమ్మాయి ఓహో నాకేదో మంచి వుపాయం చెప్పారండి అని యీ ఐన్‌స్టీన్ యింటికి పోయింది పాపం. బయట నుంచుంది. ఆయన వరండాలో పేపరు చదువుతున్నాడు. ఆయన చూచి come on come on అని పిల్చాడు. సార్ మీరు mathematics లో చాలా ప్రవీణులట నేను mathematics లో అనేక పర్యాయములు తప్పాను అనితగోడు అంతా విని వించుకుంది పాపం. సరే ఆయన అంగీకరించాడు తక్షణమే. ఫలాని టైమ్ కి వచ్చి వుండు నేను నీకు tuition చెబుతానన్నాడు. చాలా ఆనందించింది. అతని చేయి చాలా గట్టిగా పట్టుకుంది పాపం కంటి నీరు కార్చింది. నాకు యింత ధైర్యము యిచ్చిన వారు యెవరు లేరు. అందు చేత నా జీవితముపై విరక్తి చెందాను అండి. ఆమెకు ధైర్య సాహసాలను యిచ్చి పంపించాడు. నిత్యము ఐన్‌స్టీన్ వద్దకు వచ్చి tuition చెప్పించుకుంది. ఐన్‌స్టీన్ చాలా చక్కగా చెప్పేవాడు. ఈ విధంగా వస్తూ పోతూ వుండటం చూచింది ఆ బిడ్డ తల్లి. అతను గొప్పవాడు. అలాంటి వాని దగ్గరకు నా బిడ్డ పోయి అతనికి లేనిపోని హింస పెడుతున్నాదే అని ఆ బిడ్డను కొంచెం కొప్పడింది. ఒక రోజు ఐన్‌స్టీన్ యింటికి వచ్చి ఆ బిడ్డ తల్లి ఐన్‌స్టీన్ ను క్షమాభిక్ష వేడుకుంది. సార్ నా బిడ్డ తెలియకుండా యీ విధముగా శ్రమ యిస్తూ వచ్చింది. నా బిడ్డను క్షమించాలి అని చెప్పి ప్రార్థించింది. అప్పుడు ఐన్‌స్టీన్ చెప్పాడు నాకు యేమి trouble యిచ్చింది. కేవలం లెక్కలు చేసుకోటానికి మీ దగ్గరకు రావలెనా! యింత పెద్దవారిని యీ విధముగా శ్రమపెట్టటము యేమిటి? అప్పుడు ఐన్‌స్టీన్ చెప్పాడు 'చాలా పొరపాటు నేను కూడా ఆ అమ్మాయి నుండి యెన్నో నేర్చుకున్నాను' అన్నాడు. నా నుండి ఆ అమ్మాయి యెన్ని నేర్చుకుందో ఆ అమ్మాయి నుండి నేను కూడా అన్ని నేర్చుకున్నాను. ఈ ఐన్‌స్టీన్ కు లౌకిక విషయం తెలియవు. ఆ అమ్మాయికి చాలా లోకజ్ఞానము వుంది. General Knowledge commonsense అత్యవసరమని తాను గుర్తించాడు. ఈ గొప్ప విద్వాంసుల యందు అనేకరకములైన గొప్ప భావాలు వుంటుంటాయి. ఆమెకు నేను లెక్కలు చెప్పటం యేమిటి నేను పెద్దవాడను అనే ఆలోచనలు అతనిలో లేవు. ఆయన చాలా గొప్పవాడు. Tell me your company I shall tell you who you are అని ఐన్‌స్టీన్ చెప్పేవాడు.

దైవత్వములోని ఆదర్శములను మనం అందుకోవాలి. పూజించటం ప్రధానం కాదు. దేవుడు యేదో ఒక ప్రత్యేక స్థలములో మాత్రమే లేడు. అంతటా వున్నాడు. అందుకే నేను తరచు చెప్తూ వుంటాను. ఒక చిత్రపటాన్ని దేవునిగా భావించి పూజించవచ్చు గాని దేవుని చిత్రపటముగా కాదు. ఒక ఆదర్శము కోసం చిత్రపటాన్ని పెట్టుకుంటున్నామే కాని చిత్రపటమే దేవుడు కాదు. నీవే దైవం. చూసేది తానే చేసేది తానే, అనుభవించేది తానే అన్నీ తానే. ఇట్టి సంకల్పాల్ని అనుభవిస్తే యెంతో తృప్తిని పొందుతాము

116088715

వేదంనేనే. వేదాంతము నేనే. వేదవేత్తను నేనే. సర్వం వేదమయమ్. దైవమే మానవత్వం. దైవం మానుషరూపేణా
దైవత్వం మానుషరూపంతో వచ్చింది. కనుక మానవత్వాన్ని పవిత్రమైన వరప్రసాదంగా భావించాలి. ప్రసాదాన్ని
పారవేసేవాడు మూర్ఖుడు. అనుభవించేవాడు ధన్యుడు. దైవమిచ్చిన మానవత్వాన్ని సార్థకం గావించుకున్నవాడే
ధన్యుడు. ఐన్‌స్టీన్ కోట్లు గడించాడు. కాని కడపటికి అతనికి విరక్తి కలిగింది. కడకు తన్ను తాను తెలుసుకో
టమే ప్రధానమని గుర్తించాడు. తనకు దైవానికి యెంత దూరమో దైవానికి తనకు అంతే దూరం. నీకు నీవెం
త దూరం, దగ్గరే కదా. దైవానికీ నీకూ కూడ అంతే దగ్గర. 'దూరాత్ దూరే అంతికేచ' అని చెప్పింది వేదము. 'నేను
యెంత దూరంలో వున్నానని భావిస్తే అంత దూరంలో వుంటాను. ఎంత దగ్గరగా భావిస్తే అంత దగ్గరగా వుంటా
ను. దూరానికి దగ్గరకు మీ భావమే కారణం కాని నేను కాదు'. మానవుని భావములే భగవంతుని దూరం చేసు
కొంటున్నాయి. ఒక్క మనసును చక్క చేసుకుంటే సర్వమూ సరిపోతాయి.